# ప్రజాస్వరం

PRAJASWARAM తెలుగు దినపత్రిక

మెదక్ సంపుటి: 18 సంచిక: 26 శనివారం, 12 అక్టోబర్ 2024 పేజీలు: 06 వెల: రూ.1

Circulated By: Hyderabad-Medak-Sangareddy-Nalgonda-Warangal-Nizamada-Vijayawada-Guntur-Vizag Adilabad Kurnool | www.prajaswaramdaily.com









2

## హైడ్రా టార్గెట్.. బడా బాబులే

- హైడ్రాపై ప్రతిపక్షాలు అనవసరంగా నిందలు వేస్తున్నయ్
- ఎంఐఎంతో పొత్తు ఉండదు
- స్నేహపూర్వక సంబంధం మాత్రం ఉంటది
- త్వరలో కాంగ్రెస్‌లో మరిన్ని చేరికలు ఉంటయ్
- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్



### నిర్వాసితులను ఒప్పించాకే
# కూల్చివేతలు చేపట్టాలి

గతంలో అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ కూల్చేది

ఇప్పుడు దానికి హైడ్రా పేరు పెట్టి కూలుస్తున్నరు

బీఆర్ఎస్‌తో పొత్తుపెట్టుకునే ప్రసక్తే లేదు

మీడియాతో చిట్‌చాట్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

హైడ్రా కొత్తది ఏమీ కాదని అక్రమంగా చేపట్టే నిర్మాణాలను గతంలో జీహెచ్ఎంసీ కూల్చివేసేదని ఇప్పుడు దానికి పేరు మార్చి హైడ్రా పెట్టారని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. హైడ్రాపై తొందరపాటు నిర్ణయాలు తగదని దుందుడుకు నిర్ణయాలు సరికావని హెచ్చరించారు. డీపీఆర్ లేకుండా కూలగొడితే ఎలా? కూలగొట్టిన వాటికి బ్యాంక్ ఈఎంఐలు ఎవరు కట్టాలని నిలదీశారు. పేద ప్రజల ఇల్లు కూల్చమని మా ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎవరు చెప్పలేదన్నారు. హైడ్రా ఏమైనా భూతమా? అని నిలదీశారు. మూసీ పరివాహక ప్రాంతంలో 40 ఏళ్లుగా

మిగతా 2లో..

### కేసీఆర్.. 5వేల స్కూళ్లు
# మూసేసిండు
## పేదలు చదువుకోవద్దని కుట్ర పన్నిండు

కానీ బీఆర్ఎస్‌కు మాత్రం 33 జిల్లాల్లో పార్టీ ఆఫీసులు కట్టిండు

విద్యార్థులను కేసీఆర్ కులాల వారీగా విభజించిండు

పేదలంతా గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచాలని చూసిండు

మేము అలా కాదు.. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందిస్తం

అందుకే రూ.25 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మిస్తున్నం

కొందుర్గు సభలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్



**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన హయాంలో 5 వేల సర్కారు బడులను మూసివేసిండని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కానీ, తెలంగాణలో ఉన్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. వైద్య సదుపాయాలను మెరుగుపరిచి ఆరోగ్య తెలంగాణను ఆవిష్కరిస్తామన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గులో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఒక్కో స్కూల్ భవనాన్ని రూ.25 కోట్లతో 150 ఎకరాల్లో నిర్మిస్తున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా కొందుర్గులో ఏర్పాటు చేసిన సభలో

మిగతా 2లో..

# జీఎస్టీ స్కామ్‌పై ఈడీ కేసు

- కోట్ల రూపాయల అవకతవకలు జరిగినట్లు గుర్తింపు
- గతంలోనే కేసు నమోదు చేసిన సీసీఎస్ పోలీసులు
- ఇప్పుడు రంగంలోకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్
- మాజీ సీఎస్ సోమేశ్‌కుమార్‌పై ఆరోపణలు



2

### ఆ పిల్లలు గొర్రెలు, బర్రెలు కాయకపోతే
# ఏం చేస్తరు?

- సీఎం రేవంత్‌రెడ్డిపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సెటైర్



2



రతన్ టాటా వారసుడిగా
# నోయల్

- ఏకగ్రీవంగా ఎన్నుకున్న బోర్డు

2



# వైద్యారోగ్య శాఖలో 371 పోస్టులు

- నోటిఫికేషన్ విడుదల చేసిన ప్రభుత్వం
- గత పోస్టులకు అనుబంధ ప్రకటన
- నవంబర్ 17న పరీక్ష నిర్వహణ
- 99 ఫార్మసిస్టుల ఉద్యోగాలు పెంపు

2

# విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు

కాంగ్రెస్ పాలనలో విద్య, వైద్యానికి పెద్దపీట

రూ.5 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ గురుకులాలు

వాటిల్లో సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మం జిల్లాలో సమీకృత గురుకులానికి శంకుస్థాపన



2



# తెలంగాణకు గుండు సున్న

- గోదావరి పుష్కరాలకు నిధులు తేవడంలో బీజేపీ, కాంగ్రెస్ ఫెయిల్
- ఏపీకి రూ.100 కోట్లు ఇచ్చిన కేంద్రం, తెలంగాణకు ఎందుకివ్వలే?
- 16 మంది ఎంపీలు ఉన్నా.. ఒక్క రూపాయి తీసుకురాలేదు
- మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైర్

2



## ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్


ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

60 రోజుల్లో సర్వే పూర్తి చేయాలని నిర్ణయం

కమిషన్ చీఫ్‌గా రిటైర్డ్ జడ్జి జస్టిస్ షమీమ్ అక్తర్

2



# ఆ పిల్లలు గొర్రెలు, బర్రెలు కాయకపోతే ఏం చేస్తరు?

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాలతో తెలంగాణ ప్రజలను మభ్యపెడుతున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి తనపై మాట్లాడిన మాటలపై ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. 'రేవంత్ రెడ్డి.. మీరు ఈ రోజు కొందుర్గులో మాట్లాడిన మాటలు చాలా విడ్డూరంగా ఉన్నాయి. కేసీఆర్.. ఎస్సీ, ఎస్టీలను గొర్రెలకు బర్రెలకు పరిమితం చేసిండ్రని మీరు నింద వేయడం గురించి శనివారం అన్ని వివరాలతో మీడియాతో మాట్లాడుతా గాని, ముందు మీ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల నుండి ముగ్గురు సాఫ్ట్ బాల్ క్రీడాకారులు తైవాన్ ఇంటర్నేషనల్ టోర్నీకి సెలక్టు అయిండ్రంట, వాళ్ల చార్జీలకు 5 లక్షల రూపాయలు కూడా ఇస్తలేరంట మీ అధికారులు!. ఆ పిల్లలు ఇక గొర్రెలు బర్రెలు కాయకపోతే ఏం చేస్తరు?. కేసీఆర్ టైంలో అయితే ఇలాంటి ప్రతిభావంతులైన బిడ్డలకు క్షణాల్లో లక్షల్లో డబ్బులు పడేవి. దానికి నేనే ప్రత్యక్ష సాక్షిని' అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వివరణ ఇచ్చారు.

# కేసీఆర్ 5వేల స్కూళ్లు మూసేసిండు

(మొదటి పేజీ తరువాయి)



సీఎం మాట్లాడారు. చదువుకున్న విద్యార్థుల కొలువుల గురిచి కేసీఆర్ ఎప్పుడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. పేదలంతా గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ బతకాలని కేసీఆర్ భావించారని విమర్శించారు. "కాంగ్రెస్ పార్టీ అందరి పార్టీ, ఇది పేదల ప్రభుత్వం. లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు సున్నా సీట్లు వచ్చినా.. వారి ఆలోచనా విధానం మారలేదు. కేసీఆర్ గురుకుల పాఠశాలలకు ఎక్కడా సరైన భవనాలు నిర్మించలేదు. పేద విద్యార్థులు, చదువుకునే బడులు, హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను పట్టించుకోలేదు. బీఆర్ఎస్ కు మాత్రం 33 జిల్లాల్లో పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్నారు. చదువుకునే విద్యార్థులను కూడా కేసీఆర్ కులాల వారీగా విభజించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అంటూ వేర్వేరుగా గురుకులాలు పెట్టారు. గత ప్రభుత్వం 5 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేసింది. దీంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు. కొన్నేళ్లుగా బదిలీలు, పదోన్నతులు లేకపోవడంతో టీచర్లలో అసహనం ఏర్పడింది. ఈ ప్రభుత్వం 21వేల మంది టీచర్లకు పదోన్నతులు ఇచ్చి ఒక నమ్మకం కలిగించింది'అని సీఎం వివరించారు.



# విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

కుల, మతాలకు అతీతంగా అందరినీ సమన్వయ పరుచుకుంటూ ముందుకెళ్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం జిల్లాలోని లక్ష్మీపురంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలకు శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని వర్గాల వారి కోసం విద్యా బుద్ధులు నేర్పేందుకు నాంది పలికామన్నారు. చదువు, వైద్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. విద్యా విధానంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచంతో పోటీపడే విధంగా తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. "ఈ ఏడాది సమీకృత గురుకులాలకు రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. సంకల్పం, చిత్తశుద్ధి ఉంటే సాధ్యం కానిదేది లేదు. వచ్చే విద్యా సంవత్సరానికి గురుకుల భవనాలు పూర్తి కావాలి. వీటిలో సకల సౌకర్యాలు పొందుపరుస్తున్నాం. ప్రభుత్వ విద్యావిధానం నిర్వీర్యం కాకుండా చర్యలు తీసుకుంటున్నాం. విద్యాసంస్థల విద్యుత్ బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తుంది" అని భట్టి విక్రమార్క తెలిపారు.

# రతన్ టాటా వారసుడిగా నోయల్



**ప్రజాస్వరం, నేషనల్ బ్యూరో :**

టాటా ట్రస్ట్స్ చైర్మన్‌గా నోయల్ టాటా నియమితులయ్యారు. రతన్ టాటా తుదిశ్వాస విడిచిన నేపథ్యంలో ఆయన వారసుడిగా నోయల్ టాటాను ఎంపిక చేస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఈయన రతన్ టాటాకు వరసకు సోదరుడు అవుతారు. సవతి తల్లి సిమోన్ టాటా కుమారుడు. ఆయన ఇప్పటికే టాటా గ్రూపులోని పలు కంపెనీల్లో వివిధ కీలక హోదాల్లో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ట్రెంట్, వోల్టాస్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్, టాటా ఇంటర్నేషనల్ కంపెనీలకు ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. టాటా స్టీల్, టైటాన్‌కు వైస్ ఛైర్మన్‌గానూ ఉన్నారు. శ్రీ రతన్ టాటా ట్రస్ట్ బోర్డులోనూ నోయల్ సభ్యుడిగా ఉన్నారు. టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ అయిన టాటా సన్స్‌లో టాటా ట్రస్ట్స్‌కే అత్యధికంగా 66% వాటా ఉంది. అందువల్ల టాటా టస్ట్‌ర్స్‌కు ఛైర్మన్ హోదాలో ఉన్న వ్యక్తి.. గ్రూపు కంపెనీల కార్యకలాపాలు, వృద్ధి నిర్ణయాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఇప్పటివరకు టాటా ట్రస్ట్స్ ఛైర్మన్‌గా రతన్ టాటా ఉన్నారు. ఆయన మరణంతో టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ పదవి ఖాళీ అయ్యింది. ఇప్పుడు ఈ బాధ్యతలను నోయల్ టాటాకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ పదవి విషయంలో తొలుత వేర్వేరు పేర్లు వినిపించినప్పటికీ.. నోయల్ టాటాకే పగ్గాలు అప్పగించడం విశేషం.

# హైడ్రా టార్గెట్.. బడా బాబులే



**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

కాంగ్రెస్ పార్టీలో త్వరలో మరిన్ని చేరికలు ఉంటాయని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో చిట్ చాట్‌లో మాట్లాడారు. ఇప్పటికే కొంత మంది బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన వారు ఉన్నారని గుర్తు చేశారు. ఎంఐఎంతో కాంగ్రెస్‌కు ఎలాంటి పొత్తు లేదని కుండబద్దలు కొట్టారు. కేవలం స్నేహపూర్వక సంబంధం మాత్రం ఉందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాను దిగజారి వాడుతున్నదని విమర్శించారు. మంత్రులు సురేఖ , సీతక్క బలమైన నాయకులు కాబట్టి సోషల్ మీడియాలో టార్గెట్ చేస్తున్నారని ఆరోపించారు. బీఅర్ఎస్ అనెతికల్ గా డబ్బులు వెదజల్లి సోషల్ మీడియాతో తప్పులు ప్రచారం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. తాము ప్రతిపక్ష పాత్రలో ఉన్నప్పుడు మంచి పద్ధతిగా సోషల్ మీడియాను వాడుకున్నామని తెలిపారు.బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒకటే అని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒకటేనని చెప్పడానికి లిక్కర్ కేసులో కవితకు బెయిల్ రావడమేనని ఆరోపించారు. బీఆర్ఎస్ బీజేపీ కి లోపాయకారి ఒప్పందం ఉందన్నారు. ఇరువురు కలిసి మమ్మల్ని ఎదురుకోవడం వారిద్దరి టార్గెట్ అని తెలిపారు. దసరా లోపు నామినేటెడ్ పోస్టులు ప్రకటిద్దాం అనుకున్నామని, కానీ హర్యానా, జమ్మూ ఎన్నికల వల్ల దసరా లోపు నామినేటెడ్ పదవులు సాధ్యం కాదన్నారు. ఈ క్రమంలోనే నెల లోపు కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోబోతున్నామన్నారు. అక్టోబర్ 15వ తేదీన రెండు జిల్లాలు, 16వ తేదీన రెండు జిల్లాల్లో పర్యటిస్తానని అన్నారు. పూర్తి పర్యటన తర్వాతే పీసీసీ కమిటీలు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

**బడా బాబులే హైడ్రా టార్గెట్...**

హైడ్రాపై అనవసరంగా నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా టార్గెట్ పేదలు కాదని తెలిపారు. ప్రభుత్వ భూములు ఆక్రమించిన బడాబాబులే హైడ్రా టార్గెట్ అని అన్నారు. అసలు మూసీ ప్రక్షాళన అంశాన్ని తెరపైకి తీసుకొచ్చింది కేసీఆరే అని గుర్తుచేశారు. ఇప్పుడు అనవసరంగా బీఆర్ఎస్ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన, ప్రజల బాగోగులు చూడటం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ కలిసి పనిచేయబోతున్నాయని కీలక ఆరోపణలు చేశారు.



# ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**

తెలంగాణలో సమగ్ర కులగణనపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేయనున్నట్లు జీవోలో పేర్కొన్నారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వే చేయనున్నట్లు ఉత్తర్వుల్లో సీఎస్ శాంతికుమారి వెల్లడించారు. సర్వే బాధ్యత ప్రణాళికశాఖకు అప్పగించారు. 60 రోజుల్లో సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు.

**ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్...**

రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. హైకోర్టు విశ్రాంత జడ్జి జస్టిస్ షమీమ్ అక్తర్‌ను కమిషన్ చీఫ్‌గా ప్రభుత్వం నియమించింది. ఉపకులాల వారీగా ఎస్సీల వెనకబాటుతనాన్ని కమిషన్ అధ్యయనం చేయనుంది. 60 రోజుల్లో నివేదిక సమర్పించాలని కమిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం సూచించింది.

# తెలంగాణకు గుండు సున్న

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**



తెలంగాణకు రావాల్సిన నిధుల కోసం పోరాడడంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఘోరంగా విఫలమయ్యాయని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. గోదావరి పుష్కరాలకు తెలంగాణకు కేంద్రం మొండి చెయ్యి చూపడంపై ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. గోదావరి పుష్కరాల కోసం కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కి రూ.100 కోట్ల నిధులు ఇచ్చింది.. కానీ తెలంగాణకు గుండు సున్న ఇచ్చింది. మన రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా.. ఒక్క రూపాయి కూడా కేంద్రం తెలంగాణకు ఇవ్వలేదని మండిపడ్డారు.ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక నిధుల కింద రూ. 15 వేల కోట్లు మంజూరు కాగా.. తెలంగాణకు మాత్రం దక్కింది గుండు సున్నా అన్నారు. లోక్‌సభలో బీఆర్ఎస్ బలమైన స్థానంలో ఉండి ఉంటే.. ఈ అన్యాయాన్ని మేము ఎప్పటికీ సహించేవాళ్లం కాదన్నారు. ఎప్పటికైనా ఇంటిపార్టీ బీఆర్ఎస్సే తెలంగాణకు రక్షణ కవచం అన్నారు. తెలంగాణకు జరిగిన అన్యాయాలపై ఇప్పటికైనా ఆ పార్టీలు స్పందించాలని డిమాండ్ చేశారు


# వైద్యారోగ్య శాఖలో 371 పోస్టులు

**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో :**




తెలంగాణలో వైద్య ఆరోగ్య శాఖలో 371 పోస్టుల భర్తీకి మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. గత నెలలో విడుదల చేసిన ఫార్మసిస్ట్, నర్సింగ్ ఆఫీసర్ పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌కి అనుబంధంగా ఈ నోటిఫికేషన్ విడుదల చేసినట్టు బోర్డు తెలిపింది. గత నెలలో 2,050 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు ఇచ్చిన నోటిఫికేషన్‌కు ఇప్పుడు అదనంగా మరో 272 పోస్టులను జతచేసింది. దీనితో మొత్తం భర్తీ చేయనున్న నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు 2,322కి చేరాయి. ఈ నెల 14లోగా నర్సింగ్ ఆఫీసర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాని బోర్డు సూచించింది. నవంబర్ 17న కంప్యూటర్ విధానంలో పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొంది. అదేవిధంగా గతంలో ప్రకటించిన 633 ఫార్మసిస్ట్ పోస్టులకు అదనంగా మరో 99 పోస్టులను కలుపుతూ తాజాగా మరో నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో మొత్తం ఫార్మసిస్ట్ పోస్టుల సంఖ్య 732కి చేరింది. ఫార్మసిస్ట్ పోస్టులకు సంబంధించి ఈ నెల 21 వరకు దరఖాస్తులు స్వీకరించి నవంబర్ 30న పరీక్ష నిర్వహిస్తామని బోర్డు ప్రకటించింది.

# జీఎస్టీ స్కామ్‌పై ఈడీ కేసు




**ప్రజాస్వరం, తెలంగాణ బ్యూరో:**

బీఆర్ఎస్ హయాంలో జరిగిన జీఎస్టీ స్కామ్‌పై ఈడీ కేసు నమోదు చేసింది. జీఎస్టీ చెల్లింపుల్లో 46 కోట్ల మేర అవకతవకలు జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఇప్పటికే దీనిపై హైదరాబాద్ సీసీఎస్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ సీఎస్ నేతృత్వంలో జీఎస్టీ స్కామ్ జరిగినట్టు నిర్ధారించిన ఈడీ అనర్హులకు జీఎస్టీ రీపేమెంట్ చేసినట్లు గుర్తించింది. తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా సోమేశ్ కుమార్ బాధ్యతలు నిర్వహిస్తున్న తరుణంలో జీఎస్‌టీ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ చెల్లింపుల లావాదేవీల్లో దాదాపు రూ.1000 కోట్ల స్కాం చేశారని ఆరోపణలొచ్చాయి. ఓ సంస్థ, ముగ్గురు వ్యక్తులతో కలిసి ఈ స్కాం చేసినట్లు ప్రధాన ఆరోపణ. దీనిపై హైదరాబాద్ పోలీసులు క్రిమినల్ కేసు కూడా నమోదు చేశారు. వాణిజ్య పన్నుల జాయింట్ కమిషనర్ కె. రవికుమార్ పోలీసు డిటెక్టివ్ విభాగానికి ఫిర్యాదు చేయగా.. ఆ ఫిర్యాదు మేరకు వాణిజ్య పన్నుల శాఖ అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్ ఎస్వీ కాశీ విశ్వేశ్వరరావు, ఎ. శివ రామ ప్రసాద్‌పై కూడా కేసు నమోదు చేశారు.

# నిర్వాసితులను ఒప్పించాకే కూల్చివేతలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)



నివాసం అంటున్న వారికి ప్రభుత్వమే అన్ని వసతులు కల్పించి ఇప్పుడు కూల్చివేస్తామనడం సరి కాదని మండిపడ్డారు. మూసీ పరివాహక ప్రాంతంలో ధనవంతులు ఎవరు ఉండరని అంతా పేదవారే ఉన్నారన్నారు. శుక్రవారం నాంపల్లిలోని పార్టీ స్టేట్ ఆఫీస్ లో మీడియాతో నిర్వహించిన చిట్ చాట్ లో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. మూసీ నిర్వాసితుల ఇండ్లను కులగొట్టడం అనేది అంత తేలిక కాదని దానికి పెద్ద సాహసమే చేయాల్సి వస్తదన్నారు.నిజానికి కాంగ్రెస్ హయంలోనే మూసి పరివాహక ప్రాంతంలో ఎక్కువ శాతం నిర్మాణాలు జరిగాయన్నారు. మూసీ నిర్వాసితులతో సీఎం ప్రజాదర్బార్ పెట్టి అక్కడి ప్రజలను ఒప్పించాకే కూల్చివేత్తలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం డ్రైనేజీ వ్యవస్థ అంతా మూసీలోనే కలుస్తుందని, డ్రైనేజీకి ప్రత్యామ్నాయం లేకుండా సుందరీకరణ ఏంటని ప్రశ్నించారు. రిటైనింగ్ వాల్ కట్టి మూసీ సుందరీకరణ చేయవచ్చన్నారు. గంగా సుందరీకరణ కోసం చాలా తక్కువ ఖర్చు చేస్తున్నామని గుర్తు చేశారు. మూసీ ప్రక్షాళన కోసం లక్ష యాభై వేల కోట్లు అంటే ఎక్కడి నుంచి తెస్తారుని ప్రశ్నించారు. అసలు ఎందుకు అంత డబ్బు ఖర్చు అవసరపడుతున్నదని నిలదీశారు. డీపీఆర్ లేకుండానే కూల్చివేత్తలు చేపడితే ఎలా అని నిలదీశారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ద్వంసం చేయడంపై కిషన్ రెడ్డి స్పందించారు. విగ్రహాం కూల్చడం సరికాదన్నారు. ఈ ఘటనను తాము ఖండిస్తున్నామని దీనిపై బీజేపీ పోరాటం చేస్తుందని చెప్పారు.

**బీఆర్ఎస్‌తో పొత్తుకు అవకాశం లేదు..**

బీఆర్ఎస్ త్వరలోనే బీజేపీతో జతకట్టబోతున్నదనే ప్రచారం జరుగుతున్న వేళ కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ తో కాంప్రమైజ్ అయ్యే అవకాశం లేదన్నారు. ఒక్క ప్రెసిడెంట్ గా చెప్తున్నానని బీఅర్ఎస్ తో పొత్తుకు అవకాశం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీఆర్ఎస్ గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటుందనే ప్రచారం జరుగుతున్నది. దీంతో తిరిగి స్టేట్ పాలిటిక్స్ లో స్ట్రెంత్ ఆన్ అయ్యేందుకు బీఆర్ఎస్ కమలం పార్టీతో కలిసి పని చేయబోతున్నదని కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలో గులాబీ పార్టీతో తమకు పొత్తుకు ఛాన్స్ లేదని స్వయంగా కిషన్ రెడ్డి ప్రకటన చేయడం ఆసక్తిగా మారింది.



# ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి



## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్, అక్టోబర్ 11 (ప్రజా స్వరం) :**
ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం పాపన్నపేట మండలం నాగసాన్‌పల్లి గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా మాతను జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది, అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆలయ సిబ్బంది ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఏడుపాయల వనదుర్గ అమ్మవారిని కోరుకున్నట్లు పేర్కొన్నారు. విజయదశమి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు వివిధ అలంకరణలతో భక్తులకు దర్శనమిస్తారని, భక్తులు దర్శించుకుని పునీతులు కావాలని ఆకాంక్షించారు.



# జిల్లా ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు

## మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



**మెదక్, అక్టోబర్ 11 (ప్రజా స్వరం) :**
మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి మెదక్ జిల్లా ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, నాయకులు, కార్యకర్తలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉన్నదన్నారు. విజయానికి చిహ్నంగా దసరా పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా జరుపుకుంటారని తెలిపారు. దసరా రోజున కుటుంబంలోని సభ్యులందరూ ఒకే చోట గుమికూడి సామూహికంగా సంబురాలు జరుపుకోవడం తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్, బలాయ్ తీసుకోవడం పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం శుభసూచకంగా భావించే పాల పిట్టను దర్శించుకోవడం తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమన్నారు. మెదక్ జిల్లా నిత్య విజయాలు కలిగేలా దుర్గామాత కృపాకటాక్షాలు జిల్లా ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలను ప్రసాదించాలని దుర్గామాతను ప్రార్థించారు.

# దసరా పండుగ విజయానికి ప్రతీక

**- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్**



**శామీర్‌పేట, అక్టోబర్ (ప్రజా స్వరం) :**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రజలకు మేడ్చల జిల్లా కలెక్టర్ గౌతమ్ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దసరా పండుగ విజయానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకొని తొమ్మిది రోజుల పాటు దుర్గామాతను వివిధ అలంకరణలతో అలంకరించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారని, అనంతరం విజయదశమి పండగను జరుపుకోవడం ఎంతో శుభపరిణామమన్నారు. ఈ దసరా పండగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

**జగదేవ్‌పూర్, అక్టోబర్ 11(ప్రజాస్వరం) :**
జగదేవ్‌పూర్ మండలం పలుగుగడ్డ గ్రామానికి చెందిన గుర్జకుంట పరమేశ్వర్ (33) ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుకున్న బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల అంజయ్య శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యలను పరామర్శించి రూ.5వేలు ఆర్థికసాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి అండగా ఉంటామని హామీనిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేశ్వరిరవి, వార్డు సభ్యులు సుజాతసాయిరాం, కో ఆప్షన్ సభ్యులు కనకయ్య, రమేష్, బీఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు కనకయ్య, బీఆర్ఎస్ మాజీ యూత్ అధ్యక్షులు కృష్ణ, కరుణాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింహులు, ఇస్తారి, కనకయ్య, రాములు, ప్రవీణ్, ఆనంద్, శశిధర్, వెంకటేష్, కృష్ణ, బాలెల్లు, నరేష్, రవి, సుధాకర్, నర్సింహులు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.





# మహిషాసురమర్ధినిగా దుర్గమ్మ దర్శనం





**దౌల్తాబాద్, అక్టోబర్ 11( ప్రజాస్వరం) :**
తొమ్మిదవరోజు మహిషాసురమర్ధినిగా దుర్గామాత భక్తులకు దర్శనం ఇచ్చారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఆలయం, పాపమ్మ గడ్డ దుర్గమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మహిషాసురమర్ధినికి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి దేవాలయం ఏర్పాటుచేసిన దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సామూహిక కుంకుమార్చన, యజ్ఞం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పాపమ్మగడ్డ దుర్గమ్మ ఆలయం వద్ద ఏర్పాటుచేసి దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్



**చిన్నశంకరంపేట, అక్టోబర్ 11 (ప్రజాస్వరం) :**
దేవాలయాలలో దొంగతనాలు చేస్తున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మీడియాకు వివరాలు వెల్లడించారు. మెదక్ జిల్లాలోని నాగిరెడ్డి పేట్, హవేలీ ఘనపూర్, చిన్న శంకరంపేట్, చేగుంటలోని ఆలయాల్లో గత నెలలో నాలుగు దొంగతనాలు జరిగాయని చెప్పారు. ఈ నేపథ్యంలో దర్యాప్తు వేగవంతం చేశామని, చిన్న శంకరంపేట మండలం గవ్వలపల్లి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కొందరు అనుమానస్పదంగా టాటామంజా కారులో తప్పించుకొనే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. వారిని చాకచక్యంగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారని చెప్పారు. పట్టుబడిన ముఠాలో మహారాష్ట్ర నాందేడ్‌కు చెందిన అస్లాం, షేక్ ఇలియాస్, షేక్ సమీర్‌గా గుర్తించమని ఆ ముగ్గురు పాత నేరస్థులే అని ఎస్పీ తెలిపారు. అంతరాష్ట ముఠా నుంచి మూడు సెల్ ఫోన్‌లు, ఒక కారు, ఐదు లక్షల 50 వేల రూపాయల విలువచేసే బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నమని ఎస్పీ వెల్లడించారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. దొంగల ముఠాను పట్టుకున్న పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినంద నందించారు.

# బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



**దౌల్తాబాద్, అక్టోబర్ 9 (ప్రజాస్వరం) :**
అనారోగ్యంతో మృతి చెందిన హమాలీ కార్మికుడి కుటుంబానికి తోటి హమాలీ కార్మికులు ఆర్థికసాయం అందజేశారు. రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామంలో హమాలీ కార్మికుడు కొల్గూరు రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న వడ్డేపల్లి హమాలీ సంఘం కార్మికులు శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో హమాలీ కార్మికులు శ్యామనాథ్, నర్సయ్య, మురళీ, కుమార్, సత్తయ్య, సుధాకర్, యాదయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువతి మృతి

**శామీర్‌పేట, అక్టోబర్ 11 (ప్రజా స్వరం) :**
ట్రాక్టర్‌ను వింగర్ వ్యాన్ ఢీ కొట్టడంతో యువతి మృతి చెందిన సంఘటన జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం శుక్రవారం ఉదయం శామీర్‌పేట మండలం తుర్కపల్లి పరిధిలోని యూనిక్ బయోటెక్ కంపెనీకి చెందిన 8 మంది ఉద్యోగులను వింగర్ వ్యాన్‌లో ఎక్కించుకొని కంపెనీకి బయలుదేరాడు. వింగర్ వ్యాన్ డ్రైవర్ అతివేగంతో ముందు వెళ్తున్న ట్రాక్టర్‌ను ఢీకొట్టాడు. దీంతో వింగర్ వ్యాన్‌లో ముందు సీట్లో కూర్చున్న నగరంలోని బేగంపేటకు చెందిన ఉద్యోగిని ఏవిలిన్(31) అక్కడికక్కడే మృతి చెందింది. మరో ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# వైభవంగా దేవీ శరన్నవరాత్రులు



**కీసర, అక్టోబర్ 11( ప్రజా స్వరం) :**
దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా శుక్రవారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి శ్రీమహంకాళి దేవాలయంలో పురోహితులు ప్రధాన అర్చకులచే ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. 9వ రోజు శ్రీమహాకాళి దేవీ అలంకరణలో శ్రీమహంకాళి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం నిత్య అన్నదాన కార్యక్రమంలో అన్నదాత కౌకుట్ల జీవన్‌రెడ్డి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు అన్నదాతలను సత్కరించారు. సాయంత్రం మహిళలచే కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో శ్రీమహంకాళి అమ్మవారి ఆలయ కమిటీ, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## దసరా శుభాకాంక్షలు బండి రమేష్

**ప్రజాస్వరం కూకట్ పల్లి:**

కూకట్పల్లి నియోజకవర్గ ప్రజలందరికీ దసరా నవరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్. చెడుపై మంచి సాధించిన విజయానికి సూచికగా నిర్వహించుకునే దసరా ఉత్సవాలు ప్రజల్లో నూతన ఉత్సాహాన్ని,ధైర్యాన్ని కలిగించాలని ఆ దుర్గమ్మ దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని బండి రమేష్ ఆకాంక్షించారు.

## దుర్గా దేవి ని దర్శించుకున్న ప్రభుత్వ విప్

**ప్రజాస్వరం ప్రతినిధి వేములవాడ :**

దుర్గా దేవి నవరాత్రుల సందర్భంగా వేములవాడ పట్టణంలో భగవంతు రావు నగర్ లో అమ్మ భవాని ఉత్సవ కమిటీ, బిజిఆర్ యూత్,సుభాష్ నగర్ లోని శ్రీ దేవి మహంకాళి యూత్,టైగర్ యూత్, శివసేన నగర్ లో శివ సేన యూత్,రామ మందిర్ వీధిలో రామ మందిర్ బాయ్స్ యూత్,శాస్త్రి నగర్ లో,వాసవి నగర్ లో లవ్లీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్,వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంధర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు,అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు . అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురవలని వేడుకున్నారు..





## ఆర్జిత సేవలు రద్దు: ఈవో వినోద్ రెడ్డి

**ప్రజాస్వరం ప్రతినిధి వేములవాడ :**

శుక్రవారం(నేడు)మహార్నవమితోపాటు శనివారం దసరా సందర్భంగా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి గర్భాలయంలో జరిగే భక్తుల అభిషేకాలు, అన్న పూజలు, ఆకుల పూజలు, పల్లకి సేవపెద్ద సేవ, కుంకుమ పూజలు ఆర్జిత సేవలన్ని కూడా రద్దు చేసినట్లు ఈవో వినోద్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాజన్న భక్తులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా కు ఘనంగా నివాళి

**ప్రజాస్వరం కూకట్ పల్లి:**

ప్రముఖ పారిశ్రామికవేత్త టాటా గ్రూప్ చైర్మన్ రతన్ టాటా దేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చారని ఆకాంక్ష ఫౌండేషన్ చైర్మన్ చిట్నీడి వెంకట రామారావు అన్నారు. శుక్రవారం కూకట్పల్లి మున్సిపల్ పరిధి వివేకానంద నగర్ డివిజన్ వివేకానంద నగర్ ప్రాంతంలోని వివేకానంద విగ్రహం ముందు ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఎర్ర యాకన్న, రామోజీ నవీన్, స్థానికులు మణి, రాఘవేంద్ర, పలువురు ఆకాంక్ష కుటుంభ సభ్యులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**భీమదేవరపల్లి ప్రతినిధి ప్రజాస్వరం:**

పదవ తరగతి 20ఏండ్లు పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమావేశంలో తమ పాత స్నేహితులను కలుసుకున్నారు. ఈ ఆత్మీయ కలయిన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసారు. పూర్వ విద్యార్థులు వారు చదువుకున్న పాఠశాలను వేదికగా చేసుకుని ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. చదువులు చెప్పిన గురువులకు సన్మానించి వారి ఆశీర్వాదం స్వీకరించారు. వివిధ ప్రాంతాలు, వివిధ వృత్తుల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులతో పాఠశాల సందడిగా మారింది. ఈ సందర్భంగా హాజరైన వారికి జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కిషన్ రెడ్డి, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, మల్లికార్జున్, అబ్బుల్ రఫ్, రాజలింగం, కరుణాకర్, సత్యనారాయణ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కవ్వంపల్లికి సన్మానం

**గన్నేరువరం ప్రతినిధి, ప్రజాస్వరం:**

మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేడీసీసీ డైరెక్టర్ అలువాల కోటి, తెలంగాణ టీచర్స్ అండ్ లెక్చరర్ ఫోరం మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ లింగంపల్లి రమేష్ ను కలిసి శాలువాతో సన్మానించారు. మానకొండూర్ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరి చేయించి భూమి పూజ గావించినందునకు శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి కి ఘనంగా సన్మానం

**గన్నేరువరం ప్రతినిధి, ప్రజాస్వరం:**

మండల పరిధిలోని మైలారం గ్రామానికి చెందిన పురంశెట్టి బాలయ్య తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి గా నియామకం పట్ల పలువురు బీసీ సంక్షేమ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు . శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు పుల్లెల జగన్ మోహన్ ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. మున్నూరు కాపు కులస్తులు , నాయకులు కొట్టే భూమయ్య ,బొడ్డు బాలయ్య, పుల్లెల రాము, గొల్లపల్లి రవి, కొట్టె రవి , నరసయ్య, గొల్లపల్లి రవి, తోట రాజు, కయ్యం సంపత్, వరాల సత్తయ్య, గంగయ్య , పాల్గొన్నారు.



## గ్రంధాలయ చైర్మన్ ను సన్మానించిన అంబేద్కర్ సంఘం నాయకులు

**భీమదేవరపల్లి ప్రతినిధి ప్రజాస్వరం:**

హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేడం లింగమూర్తిని సిద్దిపేట జిల్లా గ్రంధాలయ చైర్మన్గా నియమించగా శుక్రవారం రోజు అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చెప్యాల ప్రకాష్ ఆధ్వర్యంలో గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోన్దూరి ఎల్లన్న, కండే సుధాకర్, మాడుగుల సంపత్, సిద్ధమల్ల వెంకటేష్, పొన్నాల ఫ్రాన్సిస్, వేముల జగదీష్, ఎర్ర కార్తీక్, కొడముంజ మల్లేష్, గంగారపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ గా కాసర్ల అరుణ్

**ప్రజాస్వరం ప్రతినిధి వేములవాడ :**

బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ గా వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన కాసర్ల అరుణ్ కుమార్ ను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ నియామకం చేపట్టినట్లు వారు తెలిపారు. గ్రామ గ్రామాన బీసీలను చైతన్య పరుస్తూ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా బాధ్యతలు అప్పగించిన వారికి కృతజ్ఞతలు

## మిత్రునికి ఆర్థిక సహకారం

**భీమదేవరపల్లి ప్రతినిధి ప్రజాస్వరం:**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో తమతో పదవ తరగతి చదువుకున్న స్నేహితుడు ఎర్ర రాజును తోటి మిత్రులు అతని తల్లి సుగుణ మరణించగా శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.13,500 ఆర్థిక సహకారం అందించారు. ఇటీవల తల్లిని కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న స్నేహితునికి కొంత చేయూత ఉంటుందని సహాయం చేసినట్లు వారు తెలిపారు. ఇందులో పోలు శ్రీకాంత్, రమేష్, మహేష్, అరుణ్, భాగ్యరాజు, శివ కుమార్ ఉన్నారు.



ప్రఖ్యాత సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహాకాళి అమ్మవారికి సనత్ నగర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ డాక్టర్ కోట నీలిమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నియోజక వర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు త్రికాల మనోజ్ కుమార్ ముదిరాజ్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

-సికింద్రబాద్ ప్రతినిధి, ప్రజాస్వరం



కరీంనగర్ లో బీసిసిఎ సీఎ బీసీసీఏ సీఏ అకాడమీ కరీంనగర్ లో బ్రాంచ్ ఓపెనింగ్ గురించి అనుమాండ్ల శేఖర్ , వీరబాబులు కేంద్ర హోమ్ సహాయక మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. కరీంనగర్ లో ఈ సందర్బంగా వారు బీసీసీఏ సీఏ అకాడమీ బ్రాంచ్ ను కరీంనగర్ లో ఓపెనింగ్ గురుంచి చర్చించారు. హైదరాబాద్, వైజాగ్, విజయవాడ లో ఇప్పటికే బ్రాంచ్‌లు ఉన్నాయాని , త్వరలోనే కరీంనగర్ లో బ్రాంచ్ ఓపెన్ చేస్తామని వారు ఈ సందర్బంగా తెలిపారు.

-కరీంనగర్, ప్రజాస్వరం

## పనిచేయని ఏటీఎం ఇబ్బందుల్లో జనం



**గన్నేరువరం ప్రతినిధి,ప్రజాస్వరం:**

గన్నేరువరం మండల పరిధిలోని గునుకుల కొండాపూర్ బ్రాంచ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు గుండ్ల పల్లి స్టేజి వద్ద ఎస్ బీ ఐ బ్యాంక్ ప్రక్కనే ఏటీఎం ను ఏర్పాటు చేశారు. ఈ ఎటిఎం చాలా రోజుల నుండి సరిగా పనిచేయడం లేదని, దీనివలన డబ్బులు డ్రా చేసుకునేందుకు వచ్చిన ఖాతాదారులు చాలా రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు .మరియు పండుగ సెలవులు ఉండడం వలన ఏటీఎం పనిచేయకపోవడం వలన ఖాతాదారులు చాలా ఇబ్బంది పడుతున్నారు. బ్యాంక్ అధికారులను అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెపుతున్నారని, పలువురు ఖాతాదారులు మండి పడుతున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా వెంటనే స్పందించి ఏటీఎం ను త్వరగా మరమ్మతులు చేయించాలని ఖాతాదారులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి చోక్కల్ల శ్రీశైలం , యువజన నాయకులు మొలుగూరి ఆంజనేయులు, స్థానికులు కురుమెల్లి రమేష్ , ఎలగోల వెంకన్న పాల్గొన్నారు.



## అనారోగ్యంతో హెడ్ మాస్టర్ మృతి


**ప్రజాస్వరం ప్రతినిధి వేములవాడ :**

అనారోగ్య కారణాలతో హెడ్ మాస్టర్ మృతి చెందారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి. సుహాసిని గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. శుక్రవారం ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో మృతి చెందినట్లు తెలుస్తోంది. ఆమె మృతి పట్ల ఉపాధ్యాయ సంఘ నాయకులు, టీచర్స్ ప్రగాఢ వ్యక్తం చేశారు.

## కన్నుల పండువగా బతుకమ్మ వేడుకలు

**బన్సీలాల్ పేట్ ప్రతినిధి, ప్రజాస్వరం:**

పద్మారావునగర్ సాయిబాబా ఆలయ సమీపంలో మహిళలు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. తీరొక్క రంగు, రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను ఓ చోట పెట్టి వందలాది మంది మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలతో ఆడి, పాడారు. అనంతరం జీహెచ్ఎమ్‌సీ ఏర్పాటు చేసిన వాటర్ పాండ్ లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

















## అన్నార్తుల ఆకలి తీర్చి.. ఆదర్శనంగా నిలుస్తున్న

# హెల్పింగ్స్ హాండ్స్

సమాజసేవే పరమావధిగా

### హెల్పింగ్ హాండ్స్ యూత్

చేయూచేయూ కలిపినువకులు

ఆకలి, ఆపదగొన్నవారికి

కొండంత భరోసా

విద్యార్థుల చదువులకు చేయూత



**ప్రజాస్వరం ప్రతినిధి వేములవాడ**


'ప్రార్థించే పెదవులకన్నా.. సాయం చేసే చేతులు మిన్న' అన్న సూక్తిని అక్షరాలా పాటిస్తున్నారు. ఈ యువకులు. 'మానవ సేవే... మాధవ సేవ'అని నమ్మి మనస్ఫూర్తిగా పాటిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. అభాగ్యులకు అండగా ఉంటూ...ఆపదగొన్నవారికి అభయహస్తం అందిస్తూ తమ జీవితాలనే సమాజ సేవకు అంకితం చేశారు. ఒక్క పిలుపుతో 'నేనున్నా'నంటూ వాలి అత్యవసర సమయంలో ఆదుకుంటున్నారు. ఆకలితో అలమటిస్తున్నవారి కడుపులు నింపుతూ.. విద్యార్థుల చదువులకు చేయూతనిస్తూ..పలువురికి స్ఫూర్తినిస్తున్నారు. వీరిని ఆదర్శంగా తీసుకున్న వందలాది మంది తమ పెళ్లి పుట్టినరోజుల సందర్భంగా వీరిద్వారా తమకు తోచిన సాయాన్ని నిరుపేదలకు అందిస్తున్నారు. సమాజ సేవలోనే సంతృప్తి ఉన్నదని తెలుసుకున్నయువకులు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కేంద్రం గా మహేష్ ఆధ్వర్యంలో హెల్పింగ్ హాండ్స్ యూత్ సమాజ సేవలో తనవంతు పాత్ర ఉండాలని విశిష్ట సేవలు అందిస్తున్నారు. ఆకలితో అలమటిస్తున్న ఎంతో మంది అభాగ్యులకు అన్నదానం చేస్తూ స్ఫూర్తినిస్తున్నాడు. దాతలు అందించిన సాయంతో రుచికరమైన భోజనాన్ని వండించి దాతల ఫోటోలను ప్యాకెట్లపై అతికించి నిరుపేదలకు దగ్గరుండి అందజేసి వారి ఆకలి తీర్చుతున్నారు. ఈ సేవ కార్యక్రమాన్ని వీడియో రూపంలో దాతలకు పంపడంతో వారు సోషల్ మీడియాలో పంచుకోవడం ద్వారా మరింతమంది స్ఫూర్తిపొంది ముందుకు వస్తున్నారు. పెళ్లి రోజు, పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేస్తున్నారు. ఈ సంప్రదాయం నయా ట్రెండ్గా కొనసాగుతున్నది. అంతేకాకుండా చలికాలంలో పేదలకు దుప్పట్లు అందజేస్తున్నారు. విద్యార్థులు, మహిళలకు ప్రోత్సాహం పేదరికంలో మగ్గుతూ చదువుకొంటున్న విద్యార్థులకు ఏటా పుస్తకాలు, టైలు, బెల్టులు అందజేస్తున్నారు.ఎక్కడ అవసరాలు ఉన్నాయో గుర్తించి అక్కడికి వెళ్లి మరీ సాయం చేస్తున్నారు.











### పేదల కడుపు నింపుతున్నానన్నఆనందం



ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడంలో ఉన్న సంతృప్తి మరెందులోనూ ఉండదు. అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న అతిపెద్దలు అన్నది వాస్తవం. నిరుపేదలకు సేవచేసే భాగ్యం లభించినందుకు, భగవంతుడికి తజ్ఞతలు తెలుపుకొంటున్నా,అన్నదానం చేసేందుకు పోటీపడుతున్నారు.వారి సాయంతో అనేకమంది ఉన్నార్తులకు సమయానికి భోజనం పెడుతున్నది. హెల్పింగ్ హాండ్స్ యూత్ ద్వారా 300 మందికి దడపుట్లు పంపిణీచేశా. దాతలు సహకారంతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించా, ప్రతిరోజూ ఏదో ఒకవేడుక సందర్భంగా అన్నదానం నాచేతులమీదుగా జరుగుతుండడం నాకెంతో గర్వంగా ఉంటుంది.

### నిరుపేదలకు సేవ చేయడం నాకెంతో ఆత్మ సంతృప్తినిస్తున్నది



భాగ్యులకు సేవ చేసే భాగ్యం కలగడం చాలా ఆనందాన్నిస్తున్నది. ఆకలి, పేదరికంతో అలమటిస్తున్నవారికి హెల్పింగ్ హాండ్స్ యూత్ ద్వారా సహాయం అందినప్పుడు వారి కళ్లల్లో కనిపించే ఆనందం మాకు వెలకట్టలేని సంతృప్తినిస్తుంది.

రేగూరి లక్ష్మణ్

MOVIE TIME
ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
12.10.2024
శనివారం | మెదక్
www.prajaswaramdaily.com




# 'విశ్వంభర' రాక...
# ఓ వేడుక

అభిమానులు, సినీ ప్రియుల దసరా వేడుకల్లో 'విశ్వంభర' ఓ భాగం కానుంది. చిరంజీవి కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'విశ్వంభర' టీజర్ శనివారం విడుదలవుతోంది. 'అందరూ ఎదురు చూస్తున్న అతని రాక ఓ వేడుక' అంటూ ఈ విషయాన్ని చిత్రబృందం శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. వశిష్ఠ దర్శకత్వంలో, యు.వి.క్రియేషన్స్ పతాకంపై రూపొందుతున్న చిత్రమిది. చిరంజీవి సరసన త్రిష నటిస్తున్నారు. విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మాతలు. నేడు విడుదలవుతున్న టీజర్‌తోపాటు, విడుదల తేదీపై కూడా చిత్రబృందం స్పష్టతనిచ్చే అవకాశాలున్నాయి. ఈ చిత్రానికి సంగీతం: ఎం.ఎం.కీరవాణి.

# నాకు స్వాతంత్ర్యమే లేకుండా చేశారు!



ఆడపిల్ల ఇంటికి భారం అనుకునే తల్లిదండ్రులు ఎంతోమంది. ఆ జాబితాలో తన పేరెంట్స్ కూడా ఉన్నారంటోంది బాలీవుడ్ బ్యూటీ మల్లికా షెరావత్. తన సోదరుడికి ప్రేమను పంచి తనపై మాత్రం వివక్ష చూపించారని చెప్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. 'నా పేరెంట్స్ ఎప్పుడూ నా సోదరుడిని ముద్దు చేసేవారు, అతి గారాబం చేసేవారు. నాపై మాత్రం వివక్ష చూపించేవారు.

# రిషి.. ఓ మంచి రేసర్



నిఖిల్ సిద్ధార్థ్ కథానాయకుడిగా సుధీర్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'. బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మించారు. రుక్మిణి వసంత్ కథానాయిక. దివ్యాంశ కౌశిక్, హర్ష తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా నవంబరు 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఈ చిత్ర టీజర్ విడుదల చేశారు. "వీడి పేరు రిషి. మనోడు లోకల్‌లో మంచి రేసర్. లండన్ వెళ్లి తెల్ల పిల్లను పడేసి ప్రపంచం మొత్తంటేద్దామనుకున్నాడు" అంటూ టీజర్‌లో నిఖిల్ పాత్రను ఆసక్తికరంగా పరిచయం చేశారు. ఈ ప్రచార చిత్రాన్ని తీర్చిదిద్దిన తీరును బట్టి.. ఇదొక సస్పెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబైనట్లు అర్థమవుతోంది.



నవీన్ చంద్ర హీరోగా లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'లెవెన్'. అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మిస్తున్నారు. రేయా, శశాంక్, అభిరామి తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సినిమా త్వరలో తెలుగు, తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ఇందులో నటి శ్రుతిహాసన్ పాడిన "ది డెవిల్ ఈజ్ వెయిటింగ్" అనే గీతాన్ని హీరో కమల్‌హాసన్ విడుదల చేశారు. ఈ పాటకు డి.ఇమ్మాన్ స్వరాలు సమకూర్చగా.. దర్శకుడు లోకేశ్ సాహిత్యమందించారు. "ఆసక్తికర కథాంశంతో తెరకెక్కిన ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఇది. స్క్రీన్‌ప్లే చాలా రేసీగా ఉంటుంది. త్వరలో విడుదల తేదీ ప్రకటిస్తాం" అని చిత్ర వర్గాలు తెలిపాయి.

# శ్రుతి.. ది డెవిల్ ఈజ్ వెయిటింగ్

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR : PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999